## శ్రీశైలం జలాషయానికి భారి వరద -4 గేట్లు ఎత్తి నీటి విడుదల



**నాగర్ కర్నూల్ :13 సెప్టెంబర్ ప్రజా జ్యోతి**

ఎగువ ప్రాంతల నుంచి వరద పెరుగుతుందడంతో శనివారం శ్రీ శైలం జలాషయానికి భారీగా వరద కొనసాగుతుంది.దీంతో 4 గేట్లను ఎత్తి సాగర్ కు నీటినివదలుతున్నారు.జూరాల,సుంకేసుల,హంద్రీ నీవా ప్రాజెక్టుల ద్వారా 2,26,192 క్యూసెక్కుల వరద వచ్చి చేరుతుంది.4 గేట్ల ద్వారా 1,10,432 క్యూ సెక్కులు,విద్యుత్ ఉత్పత్తి ద్వారా 66,280 క్యూసెక్కుల నీటిని దిగువకు వదలుతున్నారు. ఈ ఏడాది 6వ,సారి గేట్లనుఎత్తి నీటిని వదలడం గమనార్హం.




ఆదివారం 14 సెప్టెంబర్ 2025 పేజీలు : 10

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**

విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్యా నాయక్ ఆదేశించారు. శనివారం వనపర్తి మండలం, పెద్దగూడెంలోని మహాత్మా జ్యోతిబాపూలే వ్యవసాయ మహిళా డిగ్రీ కళాశాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ప్రిన్సిపాల్, సిబ్బందితో మాట్లాడారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే వంట గది, నిల్వ గది పరిశుభ్రతను క్షుణ్ణంగా పరిశీలించారు. వంట గదిని, నిల్వ గదిని ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. వంట చేసేవారు వంటకు ముందు చేతులను శుభ్రంగా కడుక్కొని వంటలు ప్రారంభించాలన్నారు. వంట సిబ్బందికి వైరల్ పరీక్షలు చేయించారా లేదా అని విచారించారు. కూరగాయలు, వంట నూనె నాణ్యత, బియ్యం సన్న రకమా కాదా అని స్వయంగా పరిశీలించారు. తాగునీటి సౌకర్యాలను తనిఖీ చేశారు. అనంతరం, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. డి.సి.ఓ శ్రీవేణి, తహసీల్దార్ రమేష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రశాంతి, ఫుడ్ సూపర్వైజర్ స్టెల్లా తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## నీట్ పీజీలో రిత్విక్ రెడ్డికి

# స్టేట్ ఫస్ట్ ర్యాంక్

## జాతీయస్థాయిలో 16వ ర్యాంకు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):**

వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన స్వప్న, భాస్కర్ రెడ్డి దంపతుల కుమారుడు డాక్టర్ రిత్విక్ రెడ్డికి నీట్ పీజీలో రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంకు సాధించారు. 2019 నీట్ లో 430 ర్యాంకు సాధించి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని భోపాల్ ఎయిమ్స్ లో ఎంబీబీఎస్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2025 నీట్ పరీక్షకు సొంతంగా సన్నద్ధమై జాతీయస్థాయిలో 684 మార్కులు సాధించి 16వ ర్యాంకు తెచ్చుకున్నారు. కాగా నీట్ పీజీలో అర్హత సాధించిన 7179 మందితో కూడిన రాష్ట్ర పీజీ ర్యాంకర్ల జాబితాను కాళోజి యూనివర్సిటీ శుక్రవారం విడుదల చేసింది. ఇందులో భాగంగా సురవరం రిత్విక్ రెడ్డి రాష్ట్రస్థాయిలో ఫస్ట్ ర్యాంక్ సాధించి వనపర్తి జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తెచ్చారు. స్వప్న, భాస్కర్ రెడ్డి దంపతుల ఏకైక కుమారుడు రిత్విక్ రెడ్డి వైద్య విద్యలో అత్యున్నత స్థానానికి చేరాలన్న తపన రిత్విక్ రెడ్డి తల్లి స్వప్నకు మెండుగా ఉండేది. కుటుంబ అవసరాలను తగ్గించుకొని తన కుమారుడికి ఎలాంటి ఆర్థిక లోటు పాట్లు లేకుండా చూసుకోవడంలో స్వప్న చాలా జాగ్రత్తలు తీసుకుంది. తల్లిదండ్రుల ఆశయాలు, నానమ్మ, తాతయ్యల ఆశీర్వాదాలతో డాక్టర్ రిత్విక్ రెడ్డి స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి కృతకృత్యులయ్యారు. జాతీయ, రాష్ట్రస్థాయిలో మంచి ర్యాంకు సాధించిన రిత్విక్ రెడ్డిని పలువురు అభినందించారు.



## కేటీఆర్‌కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి)** సెప్టెంబర్ 13:జోగులాంబ గద్వాల జిల్లాలో జరుగబోయే గద్వాల మహాగర్జన సభకు కేటీఆర్ వస్తుండగా ఎర్రవల్లి చౌరస్తాలో కేటీఆర్ కి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి,ఎమ్మెల్యే విజయుడు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు.



# రాజీ మార్గమే! రాజమార్గం!!







## లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం
## జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రమాకాంత్
## నేటి లోక్ అదాలత్ లో 23,967 కేసులు పరిష్కారం

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** రాజీ మార్గమే రాజ మార్గమని, లోఅదాలత్ లో కక్షిదారులకు సత్వర న్యాయం జరుగుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమాకాంత్ అన్నారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కోర్టు ప్రాంగణంలో లోక్ అదాలత్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ మరియు చైర్మన్,డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డి.రమాకాంత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి. రమాకాంత్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అన్ని కోర్టులలో ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరిగిందన్నారు.ఈ లోక్అదాలత్ సివిల్, ఎలక్ట్రిసిటీ, బ్యాంకు, పెట్టి కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు.రాజీ మార్గమే రాజ మార్గమని లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే సమయాభావంతో పాటు ఖర్చులు ఆదా అవుతాయని,కక్షిదారు లందరు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం డిస్ట్రిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ నసీంసుల్తానా మాట్లాడుతూ సంవత్సరాలతరబడి కోర్టుల చుట్టూ తిరగకుండా లోక్ అదాలత్ ద్వారా కేసులు త్వరితగతిన పరిష్కరించుకోవచ్చని,లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించు కుంటే ఇరుపక్షాలవారు సంతోషంగా ఉంటారన్నారు.నేటి లోక్అదా లత్ లో 23,967 కేసులు పరిష్కారం అయ్యాయని కాంపౌండింగ్ ఫీజు 61,89,914 రూపాయలు వసూలు అయ్యాయని అన్నారు.అనంతరం లోక్ అదా లత్లో రాజీ అయిన కక్షిదారులకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అవార్డు కాపీలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.వెంకట్ రామ్,ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శృతి దూత,ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీనిధి, డిఎస్పి లు శ్రీనివాసులు, సత్యనారాయణ, బార్అసోసియేషన్ అధ్యక్షు డు రమాకాంతరావు,బార్ అసోసియేషన్ సెక్రెటరీ మధుసూదన్ రావు,పోలీస్ అధికారులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, ఎక్సైజ్ అధికారులు, పాత్రికేయులు, పోలీస్ సిబ్బంది,కక్షి దారులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన..
### సీఎం ప్రామిస్ డే ను పురస్కరించుకొని నిరసన..

**దేవరకద్ర సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయం ఆవరణలో సమగ్ర శిక్ష ఉద్యోగులు 'సీఎం మాట ఇచ్చిన రోజు' ను పురస్కరించుకొని నల్ల బ్యాడ్జీలు ధరించి శనివారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు 'సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సీఎం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని' పలు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. 2023 సెప్టెంబర్ 13న హనుమకొండలోని ఏకశిలా పార్కు వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా శిబిరానికి వచ్చిన నేటి సీఎం, నాటి పీసీసీ అధ్యక్ష హోదాలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే సమస్యలు పరిష్కరించి, రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో పర్మనెంట్ చేస్తానని చెప్పి రెండు సంవత్సరాలు కావస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. విద్యాశాఖ బలోపేతానికి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సేవలను సీఎం గుర్తించి ఇచ్చిన హామీలు అమలు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపాలని వారు కోరారు. ముఖ్యమంత్రి సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు చేసి భవిష్యత్ లో హామీలను గుర్తింపు చేసే రోజు కాకుండా హామీల అమలు దినోత్సవాలు జరుపుకునేవిధంగా మా డిమాండ్స్ నెరవేర్చి అందరిని రెగ్యులర్ చేయాలి అప్పటివరకు పే స్కేల్ వెంటనే అమలుచేస్తూ మిగతా డిమాండ్స్ అయిన ఉద్యోగ భద్రతా, ప్రమాద బీమా, హెల్త్ కార్డ్స్, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్‌గ్రెషియా చెల్లించాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష రాష్ట్ర ఉపాధ్యక్షులు టి చంద్రశేఖర్ గౌడ్ క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ రాధిక శారద మెసెంజర్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## శాఖాపూర్‌లో వనపర్తి శాసనసభ్యులు తుడి మెఘారెడ్డి సహకారంతో యూరియా పంపిణీ చేసిన సింగల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి



**పెబ్బేరు సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి ):** పెబ్బేరు మండలంలోని శాగాపూర్ గ్రామంలో యూరియా కొరత ఉందని శాఖాపూర్ క్లస్టర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి తెలియజేయడంతో వారి సహకారంతో శాఖాపూర్ గ్రామానికి యూరియా సరఫరా చేయడం జరిగింది శాఖాపూర్ క్లస్టర్ గ్రామ రైతు లకు యూరియా సరఫరా జరుగుతున్నది కావున రైతులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరు ఒక మనిషికి రెండు బస్తాల చొప్పున అందించారు శాగాపూర్ క్లస్టర్ రైతులు ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ కోదండరామిరెడ్డి మరియు వైస్ చైర్మన్ జక్కుల ఆంజనేయులు గ్రామ అధ్యక్షుడు జక్కుల శ్రీనివాసులు సురేందర్ గౌడ్ మాజీ సర్పంచ్ మాజీ ఎంపీపీ రమణ పుట్ట తిరుపతయ్య పగాడాల కృష్ణ సందీప్ రెడ్డి శ్రావణ్ కుమార్ అగ్రికల్చర్ %నూా% షేక్ మున వెంకటయ్య వెంకటేశ్వర్ రెడ్డి కుమ్మరి వెంకటేష్ తెలుగు చిన్నకృష్ణయ్య బాలమ్మ తదితరులు పాల్గొన్నారు

## ట్రస్మాఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం..




**దేవరకద్ర సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి** ట్రస్మా ఆధ్వర్యంలో శనివారము జిల్లా కేంద్రంలో ఎ ఎస్ ఎం గార్డెన్ లో పాఠశాల ప్రిన్సిపల్ కు బెస్ట్ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న అనూష కాన్వెంట్ ఇంగ్లీష్ హై స్కూల్ ప్రిన్సిపల్ మణెమ్మ, బెస్ట్ ఉపాధ్యాయురాలు సరస్వతి కి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు మధుసూదన్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, శాలువాతో ఘనంగా సన్మానం చేసి మెమొంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కు చెందిన ఉపాధ్యాయులు అధికారులు పాల్గొన్నారు.

## జడ్చర్లలో కొత్త ప్రెస్ క్లబ్ ఏర్పాటు శుభ పరిణామం....
### జడ్చర్ల సీఐ కమలాకర్ అభినందనలు....

**జడ్చర్ల, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** జడ్చర్ల పట్టణంలో నూతనంగా ప్రెస్ క్లబ్ కమిటీ ఏర్పాటు కావడాన్ని జడ్చర్ల సీఐ కమలాకర్



అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% జర్నలిస్టులు సమాజ సమస్యలను వెలుగులోకి తెచ్చే వారని, ప్రజల కష్టసుఖాలను ప్రభుత్వానికి చేరవేసే వారని పేర్కొన్నారు. జర్నలిజం ఒక పవిత్ర వృత్తి అని, నిస్వార్థంగా పనిచేసే పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకులవుతారని ఆయన అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులు కలిసికట్టుగా ఉండి ప్రెస్ క్లబ్ ద్వారా మరింత సమన్వయంతో ప్రజలకు సేవలు అందించాలని సీఐ కమలాకర్ ఆకాంక్షించారు. కొత్త కమిటీ ఏర్పాటుతో జర్నలిస్టుల మధ్య ఐక్యత పెరిగి, వృత్తి మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని అన్నారు. నిజాయితీ, నిబద్ధతతో వ్రాసే వార్తలు మాత్రమే ప్రజల్లో విశ్వాసం నింపగలవని సీఐ సూచించారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కృష్ణ, ఉపాధ్యక్షుడు శేఖర్ తెలుగు, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, సంయుక్త కార్యదర్శి మల్లేష్, కోశాధికారి ప్రభాకర్, ఈసీ మెంబర్లు తాంబూలం శ్రీనివాస్, కిరణ్మయి లను శాలువా పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు జయప్రకాష్, మల్లేష్, ఖాదర్, హెడ్ కానిస్టేబుల్ రమేష్, విష్ణు, చంద్రశేఖర్, కర్ణాకర్, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** ఈగలపెంట పోలీస్ స్టేషన్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సల్వాది బాలయ్య శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.అచ్చంపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బాలయ్య అచ్చంపేట, సిద్దాపూర్, ఆమనగల్, మహబూబ్ నగర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు, ఆయనకు భార్య,ఇద్దరు కుమారులు ఉన్నారు. బాలయ్య మృతి పట్ల తోటి పోలీసు సిబ్బంది సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# 42% రిజర్వేషన్లలో 10% ముస్లింలకు పోతే బీసీలకు మిగిలేది 32 శాతమే

**బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య విమర్శ**

**"బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఉండగా దాన్ని 42 శాతానికి తగ్గించడం అన్యాయం.**



**చిన్నంబావి. మండలం సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల కేంద్రంలోని విలేకర్ల సమావేశంలో బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి రిజర్వేషన్ అంశం తీవ్ర చర్చనీయాంశంగా మారింది అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటివరకు బీసీలకు అమలులో ఉన్న 50 శాతం రిజర్వేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం తగ్గించి 42 శాతం వరకు పరిమితం చేయడం, అందులోనూ ముస్లింలకు ప్రత్యేకంగా 10 శాతం కేటాయించాలన్న నిర్ణయంపై బీజేపీ మండిపడింది.రాష్ట్ర బీజేపీ నాయకుడు కురువ చిన్న మల్లయ్య మాట్లాడుతూ, "ఇది బీసీలపై జరిగిన మోసం. ఇప్పటికే వెనుకబడి ఉన్న బీసీలకు లభిస్తున్న హక్కులను కోసి, ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ముస్లింలకు అనుకూలంగా కాంగ్రెస్ పనిచేస్తోంది" అని ఆరోపించారు. బీసీల హక్కులు కుదించారన్న విమర్శ"బీసీలకు 50 శాతం రిజర్వేషన్ ఉండగా దాన్ని 42 శాతానికి తగ్గించడం అన్యాయం. ఆ 42 శాతం రిజర్వేషన్లలో ముస్లింలకు 10 శాతం వేరు చేయడం బీసీ వర్గాలపై రెండోసారి మోసం చేయడమే" అని మల్లయ్య స్పష్టం చేశారు. బీసీలు రాష్ట్రంలో అతిపెద్ద జనాభా కలిగిన వర్గమని, వారికి సరితూగే రిజర్వేషన్ ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగంగా అన్యాయం చేస్తోందని ఆయన విమర్శించారు.అమలు కాని హామీలు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు 420 హామీలు ఇచ్చిందని, కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీ కూడా అమలు కాలేదని మల్లయ్య మండిపడ్డారు. రైతులకు యూరియా ఎరువులు దొరకక వ్యవసాయ పనులు దెబ్బతింటున్నాయని,విద్యుత్ సమస్యలు పెరిగి పంటల సాగు ఆగిపోతున్నాయని ఆయన ఉదాహరణలు చూపారు. "అధికారం కోసం ఇచ్చిన హామీలు ఇప్పుడు మాయమైపోయాయి. ప్రజలు ఈ మోసాన్ని గమనిస్తున్నారు" అని ఆయన హెచ్చరించారు.

**ముస్లింలకు 10% ప్రత్యేక రిజర్వేషన్‌పై అభ్యంతరం**

ముస్లింలకు ప్రత్యేకంగా 10 శాతం రిజర్వేషన్ కేటాయించడం పూర్తిగా మతపరమైన వర్గీకరణ అని, ఇది రాజ్యాంగ విలువలకు విరుద్ధమని బీజేపీ అభిప్రాయపడుతోంది.రిజర్వేషన్ అనేది సామాజి కంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ఉద్దేశించబడినదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని ఓటు బ్యాంకు రాజకీయాలకు వాడుక చేస్తోందని బిజెపి నాయకులు కురువ మల్లయ్య తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు పిలుపు"ఈప్రభుత్వం బీసీల హక్కులను కోసి,రైతులు%-%కూలీలను ఇబ్బందుల్లోకి నెట్టింది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి" అని బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్న మల్లయ్య పిలుపునిచ్చారు.తెలంగాణ రాజకీయాల్లో బీసీలు ఎప్పుడూ కీలక ఓటు బ్యాంక్‌గా ఉన్నారు. ఈ వర్గానికి కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్‌లో కోత విధించడం బీజేపీకి పెద్ద రాజకీయ అవకాశం లభించినట్లుగా కనిపిస్తోంది.కాంగ్రెస్ వ్యూహం: ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్ కేటాయించడం ద్వారా మైనారిటీల మద్దతును బలోపేతం చేసుకోవాలనే ప్రయత్నం.బీజేపీ వ్యూహం: దీన్ని బీసీలపై ద్రోహంగా చూపించి, అసంతృప్తిని తమవైపు తిప్పుకోవడం. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ అంశం ప్రధాన ఎజెండాగా మారడం ఖాయం. బీసీలలో ఏర్పడుతున్న అసంతృప్తిని బీసీల గొంతు కోసేందుకే రాహుల్, రేవంత్ రెడ్డి ప్రయత్నం. బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య అ కుట్రలను బీసీ సమాజం తిప్పికొట్టాలని అన్నారు

## ఉచిత స్పీచ్-హియరింగ్ శిబిరం విజయవంతం

**-భవిష్యత్తులో ఉచిత శిబిరాలను కొనసాగిస్తాం**

**-ప్రశాంతి కుమారి**



**నాగర్‌కర్నూల్ : సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మొదటి సారిగా ప్రశాంతి స్పీచ్ %డ% హియరింగ్ క్లినిక్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన స్పీచ్ %డ% హియరింగ్ శిబిరం విజయవంతంగా ముగిసిందని క్లినిక్ నిర్వహకులు ప్రశాంతి కుమారి తెలిపారు.%జుచీ %నిపుణులు డాక్టర్.యామ త్రినాథ్ ఆధ్వర్యంలో చెవులు వినికిడి సమస్యలు,మాటలు రావడంలో ఆలస్యం, ఆటిజమ్ / %ాణఇణ%,గొంతు సమస్య, డౌన్ సిండ్రోమ్ వంటి సమస్యలపై నిపుణులు డాక్టర్.యామ త్రినాథ్ పరీక్షలు నిర్వహించి సలహాలు అందించారు.ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 05 గంటలవరకు సాగిన ఈ శిబిరంలో వినికిడి లోపం ఉన్నవారు మరియు మాటల సమస్య ఉన్న పిల్లలు 40 మందికి పైగా వచ్చారని,ఇలాంటి శిబిరాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని క్లినిక్ ప్రతినిధి ప్రశాంతి కందుకూరి తెలిపారు.

## ఘనంగా ఆర్.కృష్ణయ్య జన్మదినం



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు,రాజ్య సభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య 71వ, జన్మదినాన్ని శనివారం నాగర్ కర్నూల్ పట్టణం కేంద్రంలోని బీసీ సంక్షేమసంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్షుడు కాళ్ళ నిరంజన్ మాట్లాడుతూ ఆర్.కృష్ణయ్య దేశంలోనే బీసీల కోసం ఉదయించిన సూర్యుడని,ఆయన చేసిన ఉద్యమాలద్వారానే బీసీలు చైతన్యవంతులు అయ్యారని,ఎందరికో నాయకత్వ లక్షణాలు అందించి ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దారని విద్యార్థుల ఉపకర వేతనాల గురించి అనేక పోరాటాలు చేసి ఉపకరణ వేతనాలు పొందే విధంగా విద్యార్థులకు ఆర్థిక వెసులుబాటు కలిగిందని,ఉద్యోగాల భర్తీకి అనేక ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేసి ఉద్యోగాలు పొందే విధంగా కృషి చేశారని అన్నారు.ఆర్.కృష్ణయ్య నాయకత్వంలోనే నాటి నుండి నేటి వరకు బీసీ ఉద్యమం బలపడిందని అన్నారు.కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్,బిసి పొలిటికల్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అరవింద్ చారి,బిజెపి సీనియర్ నాయకులు విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు నేష లక్ష్మయ్య,సుధాకర్ గౌడ్,పబ్బతి శ్రీనివాసులు,లక్ష్మణ చారి,బాలయ్య, నవీన్ పాల్గొన్నారు.

## ట్రస్మా ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం..



**దేవరకద్ర సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి** జిల్లా కేంద్రంలో ఏఎస్ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో శనివారం జిల్లాలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలకు ఆచార్యదేవోభవ అను కార్యక్రమా న్ని చేపట్టి కరస్పాండెంట్లకు ఉత్తమ ఉపాధ్యాయులకు గురుపూజోత్సవ సన్మాన కార్యక్రమాన్ని ట్రస్మాజిల్లా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలోట్రస్మా రాష్ట్ర అధ్యక్షు లు మధుసూదన్, ఈ కార్యక్రమాన్ని క్రాంతి కుమార్ వంశీ చందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులులక్ష్మణ్ మరియు ఇతర కరస్పాం డెంట్లఆధ్వర్యంలో 300కు పైగా పాఠశాలు పాల్గొన్నాయి.

## జడ్చర్లలో నూతన ప్రెస్ క్లబ్ కమిటీకి కెమిస్ట్ డ్రగ్గిస్ట్ సంఘం అభినందనలు



**జడ్చర్ల, సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి :** జడ్చర్లలో ఇటీవల ఏర్పాటు అయిన నూతన ప్రెస్ క్లబ్ కమిటీకి కెమిస్ట్ డ్రగ్గిస్ట్ సంఘం మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు వానపల్లి ప్రశాంత్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి వంతెనలా పనిచేస్తారని పేర్కొన్నారు. సమాజ అభివృద్ధిలో మీడియా పాత్ర ఎంతో కీలకమని, జర్నలిస్టుల కృషి వలన ప్రజా సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ప్రశాంత్ అన్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడు వి. కృష్ణ, ఉపాధ్యక్షుడు తెలుగు శేఖర్, ప్రధాన కార్యదర్శి సుల్తాన్, జాయింట్ సెక్రెటరీ మల్లేష్ , కోశాధికారి ప్రభాకర్, ప్రెస్ క్లబ్ లీగల్ అడ్వైజర్ బాద్మి రవిశంకర్, ఈసీ మెంబర్లు తాంబూలం శ్రీనివాస్, కిరణ్మై లను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ డ్రగ్గిస్ట్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్మోహన్, కోశాధికారి రాఘవేందర్ , జడ్చర్ల అధ్యక్షుడు ముచ్చర్ల శ్రీకాంత్, సభ్యులు కిరణ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల గర్జన మహాసభ బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో విజయవంతం

**సభను విజయవంతం చేసిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు**



**గద్వాల (ప్రజా జ్యోతి) సెప్టెంబర్13:** గద్వాల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ, జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో తేరుమైదానంలో గద్వాల గర్జన సభ ఏర్పాటు చేయగా ఈసభకు కేటీఆర్ రావడంతో మాజీ ఎంపీపీలు,జడ్పీటీసీలు, సర్పంచులు కేటీఆర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కండువా కప్పుకోవడం జరిగింది.ఈ సభ అంతట విజయవంతం కావడానికి కృషిచేసిన ప్రతి నాయకులకు కార్యకర్తలకు నా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపిన బాసు హనుమంతు నాయుడు.

## రేణు హత్య కేసులో నిందితులు అరెస్ట్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో రేణు అగర్వాల్‌ను హత్య చేసి పరారైన నిందితులు పోలీసులకు చిక్కారు. మూడు రోజుల గాలింపు తర్వాత వారిని జార్ఖండ్‌లో అదుపులోకి తీసుకున్నట్టు సమాచారం. హత్య చేసిన తర్వాత స్కూటీపై వాళ్లు వెళ్లిన మార్గాలను సీసీ ఫుటేజ్ ద్వారా ట్రాక్ చేసిన పోలీసులు చివరకు విజయం సాధించారు. ఐదు బృందాలుగా గాలించిన పోలీసులు ఓ క్యాబ్ డ్రైవర్ ఇచ్చిన సమాచారంతో అరెస్టు చేశారు. మొత్తం ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది. కూకట్‌పల్లి స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో ఉంటోంది రేణు అగర్వాల్ ఫ్యామిలీ. వారి వద్ద రోషన్ అనే వ్యక్తి చాలా కాలంగా పని చేస్తున్నాడు. అతను ఈ మధ్య కాలంలోనే హర్ష అనేవ్యక్తిని పని పెట్టాడు. వంట పని కోసం అతన్ని తీసుకొచ్చాడు. అగర్వాల్ ఫ్యామిలీ ఫతేనగర్‌లో స్టీలు దుకాణం నిర్వహిస్తోంది. దుకాణానికి రేణు కుమారుడు, భర్త వెళ్లిపోయిన తర్వాత హర్ష, రోషన్ ఇద్దరు దారుణానికి ఒడిగట్టారు. డబ్బుల కోసం రేణును తాళ్లతో కట్టి, చిత్రవధ చేసి చంపేసిన నిందితులు ఇద్దరూ ఆ ఇంట్లోనే స్నానం చేసి బట్టలు మార్చొని ఆమె స్కూటీ తీసుకొని వెళ్లిపోయారు. రైల్వే స్టేషన్, బస్‌స్టాండ్‌కు వెళ్లే పోలీసులకు చిక్కుతామని గ్రహించి క్యాబ్ బుక్ చేసుకొని జార్ఖండ్ వెళ్లిపోయారు. వారి కదలికలను ట్రాక్ చేసిన పోలీసులు క్యాబ్‌లో వెళ్లినట్టు గుర్తించారు. వెంటనే క్యాబ్ డ్రైవర్‌ను పట్టుకొని ప్రశ్నిస్తే వారంతా జార్ఖండ్ వెళ్లినట్టు చెప్పాడు. వెంటనే పోలీసులు విమానంలో జార్ఖండ్ వెళ్లారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. రేణును హత్య చేసిన నిందితులతోపాటు వారికి సహకరించిన మరో వ్యక్తిని కూడా అదుపులో తీసుకున్నట్టు తెలుస్తోంది. ఆ వ్యక్తి నిత్యం ఫోన్‌లో టచ్‌లో ఉంటూ ఎప్పుడు ఏం చేయాలో చెప్పినట్టు తెలుస్తోంది.డబ్బులు, నగదు కోసమే రేణును హత్య చేసినట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. చాలా కాలంగా ఆ ఇంట్లో పని చేస్తున్న రోషన్... హర్షను ఎందుకు తీసుకొచ్చాడనే కోణంలో వారిని ప్రశ్నించారు. కేవలం డబ్బులు కొట్టేసేందుకే కొన్ని రోజుల క్రితం వంట మనిషిగా హర్షను వారి ఇంట్లో పనికి కుదర్చాడా అనే అనుమానం వ్యక్తమవుతోంది. హత్య చేయడానికి ముందు వరకు నిందితులు ఇద్దరూ పార్టీ చేసుకున్నట్టు తెలుస్తోంది. స్థానికంగా జరిగిన వినాయక నిమజ్జన కార్యక్రమంలో కూడా పాల్గొన్నట్టు పోలీసులు వీడియోలు సంపాదించారు. అందరితో కలిసి డ్యాన్స్‌లు వేసినట్టు వీడియోల్లో కనిపిస్తోంది.

## డ్వాక్రా సంఘాలకు గుడ్ న్యూస్

**హైదరాబాద్ :** తెలంగాణలో డ్వాక్రా సంఘాలకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఒక్కో సంఘానికి నగదుతోపాటు చీరలు పంపిణీ చేయనుంది. ఇప్పటికే నగదు విడుదల కాగా, ఇప్పుడు చీరల పంపిణీ త్వరలోనే స్టార్ట్ కానుంది. తెలంగాణలో డ్వాక్రా సంఘాలకు రివాల్వింగ్ ఫండ్ నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 4,079 సంఘాలకు ఈ నిధులు అందబోతున్నాయి. ఆరు కోట్ల పది లక్షల రూపాయ లను ప్రభుత్వం ఇస్తోంది. అంటే ఒక్కో సంఘానికి పదిహేను వేల రూపాయలు అందబోతున్నాయి. ఈ నిధులు ఎక్కువగా మహబూబాబాద్‌జిల్లాకు వస్తుంటే అతి తక్కువ మంచిర్యాల జిల్లా అందుకోనుంది. అక్కడ కేవలం మూడు సంఘాలకు మాత్రమే ఈ నిధులు వస్తున్నాయి. దసరా వస్తున్నందున మహిళా సంఘాలకు ఇందిరమ్మ పేరుతో చీరల పంపిణీ చేయనున్నారు. ఈ నెల 23 నుంచి ఈ చీరల పంపిణీ కార్యక్రమం మొదలు కానుంది. ఈ చీరల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారు. ప్రతి మహిళా సంఘ సభ్యురాలికి ఏటా రెండు చీరలు ఇస్తారు. ఒకటి దసరాకు ఇస్తారు. రెండోది సంక్రాతికి ఇవ్వబోతున్నారు. ఇందిరమ్మ చీరలను సిరిసిల్ల నేత కార్మికులు తయారు చేశారు. ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్డర్ మేరకు ఇప్పటికే యాభై లక్షలకుపైగా చీరలు నేశారు. మరో పది లక్షలు నేస్తున్నారు. ఒక్కో చీర ధర 800 రూపాయలు ఉంటుందని చెబుతున్నారు.

## కేసీఆర్ వల్ల తెలంగాణ రాలేదు

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర సాధన ఘనత కేవలం కేసీఆర్‌కు మాత్రమే దక్కదని, రాష్ట్రం కోసం జరిగిన సుదీర్ఘ పోరాటంలో ఆయనది ఒక పాత్ర మాత్రమేనని ప్రొఫెసర్ కోదండరాం స్పష్టం చేశారు. కేసీఆర్ వల్లే రాష్ట్రం వచ్చిందనే వాదనను తాను అంగీకరించబోనని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నాచౌక్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో నిన్న నిర్వహించిన మహాధర్నాలో ఆయన మాట్లాడారు.కేసీఆర్ పాలనలో తెలంగాణ ఉద్యమకారులు తీవ్ర భయాందోళనల మధ్య బతికారని, కనీసం నోరు విప్పి తమ సమస్యలు చెప్పుకోలేని దుస్థితి ఉండేదని కోదండరాం విమర్శించారు. ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్లను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఇందుకోసం ఉద్యమ సంఘాలన్నీ ఏకతాటిపైకి వచ్చి ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దీనిపై చర్చించేందుకు ఈ నెల 15న జన సమితి రాష్ట్ర కార్యాలయంలో ఉద్యమ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ, తెలంగాణ ఒక వ్యక్తి వల్లే వచ్చిందన్న ప్రచారాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. ఎందరో చేసిన త్యాగాలు, సమష్టి పోరాటాల ఫలితమే తెలంగాణ అని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు.సౌత్‌ఇండియా పొలిటికల్ జేఏసీ చైర్మన్ గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ బీఆర్ఎస్ నేతలు చేసిన భూకబ్జాలపై ప్రభుత్వం సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మరో 500 మంది కళాకారులకు ఉద్యోగాలు కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉందని తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ వెన్నెల గద్దర్

## సైబర్ మోసాలకు బలి అయినా శ్రీధర్ సైబర్ క్రైమ్ బాధితుడికి రిఫండ్

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) సెప్టెంబర్ 13:** అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ సైబర్ మోసానికి గురై 18 వేల రూపాయలు నష్టపోయాడు. బాధితుడు చేసిన ఫిర్యాదులు ఆధారంగా ఇటిక్యాల మండల ఎస్సై కే రవి,సైబర్ వారియర్ బి దాస్ నాయుడు కేసును విచారించి బాధితుడికి గద్వాల జిల్లా న్యాయ సేవా సంస్థ సహకారంతో రిఫండ్ చేయించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ,సైబర్ మోసాల పట్ల జాగ్రత్తగా ఉండాలని1930 కి ఫోన్ చేయాలని అన్నారు.

## డిండికి నీటి తరలింపును అడ్డుకుంటా -మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ : సెప్టెంబర్ 13 ప్రజా జ్యోత** పాలమూరు రంగారెడ్డి నీటి తరలింపు నిర్ణయంపై మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చెసారు.శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగం జనార్ధన్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి ఎత్తిపోతల ద్వార కేవలం 7 లక్షల ఎకరాలకు మాత్రమే సాగు నీరు అందుతుందని కల్వకుర్తి ఎత్తిపోతలలో మూడు మోటర్లు మాత్రమే పనిచేస్తున్నాయి,రెండు మోటార్లు కాలిపోయి రెండేళ్లు అయినా కొత్తవి ఎందుకు బిగించలేదని అన్నారు.శ్రీశైలం ద్వారా డిండికి నీరు తరలిస్తే అభ్యంతరం లేదని,ఎత్తిపోతల ద్వారా తరలిస్తే సహించేది లేదన, నల్లగొండ జిల్లాకు ఇప్పటికే సాగునీరు అందుతోందని పాలమూరుకు అన్యాయం చేయొద్దన్నారు. రాజకీయాలకు అతీతంగా అక్రమ నీటి తరలింపును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

# కలసి ఉంటే కలదు సుఖం,, రాజి మార్గమే ఉత్తమం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్ రమేష్ బాబు**




**జయశంకర్ భూపాలపల్లి :** రాజి మార్గాన్ని ఎంచుకొని వివా దాలు లేని జీవితాలను గడపాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి. హెచ్.రమేష్ బాబు అన్నారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కోర్టు ప్రాంగణాల్లో శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తిగారు మాట్లాడుతూ చిన్న చిన్న విషయాల్లో పంతాలకు పోయి గొడవలు పెట్టుకుంటే నష్టమే తప్ప లాభం ఉండదన్నారు. జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజి పడి కేసుల్లో నుండి బయటపడాలని జడ్జి గారు తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి మరియు న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ మాట్లాడుతూ క్షమా గుణాన్ని కలిగివుండడం గొప్ప విషయం అన్నారు. ప్రతిఒక్కరు సోదరభావంతో మెలగాలని వారు తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.ఆర్. దిలీప్ కుమార్ నాయక్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, అడిషనల్ ఎస్.పి. నరేష్ కుమార్, జిల్లావైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుసూదన్, లేబర్ కమిషనర్ వినోద, గవర్నమెంట్ ప్లీడర్ బోట్ల సుధాకర్, అడ్వొకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వి. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి వి. శ్రావణ్ రావు, బెంచి మెంబర్లు ఎం.డి. లతీఫ్, అబ్దుల్ కలాం, మంగళపల్లి రాజ్ కుమార్, రావుల రమేష్, కనపర్తి కవిత, మొయినుద్దీన్, సంధ్య, నాగవత్ తిరుమల, పోలీసు అధికారులు పి.కుమార్, ఏ.నరేష్ కుమార్, కర్ణాకర్ రావు, వెంకటేశ్వర్లు బ్యాంకు ప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.'